నల్లగొండలో కేక్ కట్ చేస్తున్న జడ్పీచైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

దేవరకొండలో మొక్క నాటుతున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

ఘనంగా కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు

- జిల్లా వ్యాప్తంగా కేక్ కటింగ్‌లు
- బీఆర్ఎస్ శ్రేణుల సేవా కార్యక్రమాలు

నల్లగొండ, ఫిబ్రవరి 17 : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, శ్రేణులు, అభిమానులు కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంచుకొని కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలుచోట్ల రక్తదానాలు, అన్నదానం, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నల్లగొండలోని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వీటీ కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బీఆర్ఎస్, బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్లడ్ ప్యాకెట్లు, రోగుల సహాయకులకు అల్పాహారం పంపిణీ చేశారు. మిర్యాలగూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. దేవరకొండ బస్టాండు వద్ద మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. నకిరేకల్‌లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. హాలియాలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ రక్తదానం చేశారు. కేసీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేసీఆర్ జన్మదినోత్సవంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. కనగల్ మండలం దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు పూజలు నిర్వహించారు. కట్టంగూర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. చిట్యాలలో కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. డిండి మండల కేంద్రంలో పేదలకు పండ్లు పంపిణీ చేశారు. పీఏపల్లిలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. వేములపల్లి మండలం శెట్టిపాలెంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రావులపెంట గ్రామంలోని తిరుతపమ్మ మాలధారులకు అన్నదానం చేశారు. నాంపల్లి పండ్లు పంపిణీ చేశారు. క్రీడాకారులకు క్రీడా సామగ్రి అందజేశారు.

హాలియాలో సీకే యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

నకిరేకల్‌లో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేసీఆర్ జన్మదినం సందర్భంగా నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్‌వీ నాయకులు


పీఏపల్లిలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, నాయకులు

వేములపల్లి : శెట్టిపాలెం గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

దుప్పలపల్లి గోదామును పరిశీలిస్తున్న కలెక్టర్ హరిచందన, ఎస్పీ చందనాదీప్తి

దుప్పలపల్లి గోదాములో అన్ని సౌకర్యాలు కల్పించాలి

- అధికారులకు కలెక్టర్ హరిచందన ఆదేశం

నల్లగొండ, ఫిబ్రవరి 17 : రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి గోదాములో ఏర్పాటు చేయనున్న ఎన్నికల కౌంటింగ్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ చందనాదీప్తి, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులతో కలిసి దుప్పలపల్లి గోదామును శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుప్పలపల్లి గోడౌన్ కౌంటింగ్ కేంద్రంలో ఏడు నియోజకవర్గాలకు చెందిన ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో స్ట్రాంగ్ రూములను సైతం ఈ కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఇదివరకే ఆరు స్ట్రాంగ్ రూములు ఉండగా, మరొకటి ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. ఆమె వెంట అడిషనల్ ఎస్పీ నాయక్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ డీఈ నాగయ్య, ట్రాన్స్‌కో అధికారులు ఉన్నారు.

మత్తు మందు వికటించడంతోనే బాలిక మృతి

- నిర్ధారించిన జిల్లా వైద్యాధికారి

శ్రీసాయి ఆర్థోకేర్ ఆసుపత్రిలో విచారణ చేపడుతున్న జిల్లా వైద్యాధికారి కొండల్‌రావు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 17 : కాలుకు శస్త్రచికిత్స నిర్వహించేందుకు ఇచ్చిన మత్తు మందు వికటించి తొమ్మిదేండ్ల బాలిక మృతిచెందిన సంఘటనపై జిల్లా వైద్యాధికారి కొండల్‌రావు శనివారం విచారణ జరిపారు. మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలోని శ్రీసాయి ఆర్థోకేర్ ఆసుపత్రిని ఆయన తనిఖీ చేసి బాలికకు అందించిన వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శస్త్ర చికిత్సకు ముందు ఆసుపత్రికి చెందిన ఆర్థోపెడిక్ డాక్టర్ స్వయంగా బాలికకు మత్తు మందు ఇచ్చినట్లుగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలిపారు. అనస్థీషియా పర్యవేక్షణలో మత్తు మందు ఇవ్వాల్సి ఉండగా అలాంటి జాగ్రత్తలేవీ పాటించలేదని, మోతాదుకు మించి మత్తు ఎక్కించడంతో బాలిక కోమాలోకి వెళ్లి మృతి చెందినట్లు భావిస్తున్నామని తెలిపారు. సంఘటనపై ఆసుపత్రి డాక్టర్ శ్రీనివాసరాజు వాంగ్మూలాన్ని సేకరించినట్లు డీఎంహెచ్‌ఓ తెలిపారు. తమ విచారణలో గుర్తించిన అంశాలపై నివేదిక రూపొందించి తదుపరి చర్యల నిమిత్తం కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేస రవి, సీహెచ్‌ఓలు వెంకయ్య, శ్రీనివాసస్వామి ఉన్నారు.

యాదాద్రి పవర్‌ప్లాంటులో అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ చందనాదీప్తి

యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రజాభిప్రాయ స్థల పరిశీలన

దామరచర్ల, ఫిబ్రవరి 17 : యాదాద్రి పవర్ ప్లాంటు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు నిర్వహించే ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ చందనాదీప్తి శనివారం పరిశీలించారు. ఈ నెల 20న జరిగే గ్రామసభకు తాళ్లవీరప్ప గూడెం, వీర్లపాలెం, తిమ్మాపురం, కల్లేపల్లి, పుట్టలగడ్డతండా, కపూర్‌తండాకు చెందిన గ్రామస్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంతరాలు, ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు.

ఈ సందర్భంగా టీఎస్ జెన్‌కో, బీహెచ్‌ఈఎల్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారు. చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ రాజశేఖర్ రాజు, ఎస్ఐ రవి ఉన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన వారిని సత్కరిస్తున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి

కొత్త కానిస్టేబుళ్లకు సన్మానం

నల్లగొండ, ఫిబ్రవరి 17 : గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ అందించిన ఉచిత కోచింగ్ పొంది పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన వారికి జిల్లా కేంద్రంలోని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి నివాసంలో ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ వెంకట్‌రెడ్డి ట్రస్ట్ ద్వారా కోచింగ్ పొంది ఉద్యోగాలు పొందడం సంతోషంగా ఉన్నదన్నారు. రానున్న రోజుల్లో ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ఆపన్నులకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో కోచింగ్ ఫ్యాకల్టీ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు అయితగాని స్వామిగౌడ్, హరికృష్ణ, గోపాల్‌రెడ్డి, సంజీవ, ఎర్రమాద వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కోదండాపురం జాతర పోస్టర్ ఆవిష్కరణ

చందంపేట (దేవరకొండ), ఫిబ్రవరి 17 : పీఏపల్లి మండలంలోని కోదండాపురం గ్రామంలో నిర్వహించే జాతర పోస్టర్‌ను దేవరకొండలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గజ్జెల వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత, గజ్జెల లక్ష్మి నారాయణరెడ్డి, అర్చకులు శ్రీకాంత్, నాగరాజు, మహేందర్, సంతోష్‌రెడ్డి, సైదిరెడ్డి, లక్ష్మణ్, సత్యనారాయణ, నరేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, సహదేవుడు, రామ్‌సింగ్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, నారాయణదాసు నగేశ్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 17 : మండలంలోని ఆగామోత్కూరులోని పాలేరు వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న తిప్పర్తి మండలానికి చెందిన జక్కల మధు ట్రాక్టర్‌ను స్థానిక పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ మధుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు.

దైవ దర్శనానికి వెళ్లి వస్తూ..

- రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నీలగిరి, ఫిబ్రవరి 17 : చెర్వుగట్టు బ్రహ్మోత్సవాల సందర్భంగా జడల రామలింగేశ్వరస్వామి దైవ దర్శనానికి వెళ్లి వస్తూ శనివారం ఓ మహిళ రోడ్డు ప్రమాదానికి గురై దుర్మరణం చెందింది. నల్లగొండ వన్ టౌన్ సీఐ సత్యనారాయణ తెలిసిన వివరాల ప్రకారం.. కనగల్లు మండలం బొమ్మేపల్లికి చెందిన దాసరి కోటేశ్, లక్ష్మమ్మ దంపతులు తమ కుమారుడు శివతో కలిసి బైక్‌పై శనివారం ఉదయం చెర్వుగట్టు జాతరకు వెళ్లి తలంబ్రాలు సమర్పించారు. తిరిగి ఇంటికి వస్తుండగా పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో వెనుక వచ్చిన టిప్పర్ ఢీకొట్టింది. దీంతో లక్ష్మమ్మ (28) టిప్పర్ టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతిచెందింది. కోటేశ్, శివ మరోవైపు పడగా స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మృతురాలి సోదరుడు జానయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

9999 నెంబర్‌కు రూ.5.69లక్షలు

ఆర్టీఏ ఫ్యాన్సీ నంబర్లకు అనూహ్య స్పందన

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 17 : ఆర్టీఏ ఫ్యాన్సీ నెంబర్లకు అనూహ్య స్పందన లభించింది. శనివారం నిర్వహించిన ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో TS05 FQ 9999ను మిర్యాగూడకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి 5,69,001 రూపాయలకు దక్కించుకున్నారు. 0005 నెంబర్ రూ.55,555, 0045 నెంబర్ రూ.13,100 ధర పలికింది. ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో మొత్తంగా రూ.6.37.656 ఆదాయం లభించినట్లు ఆర్టీఏ అధికారి లావణ్య తెలిపారు.

యువతి అదృశ్యం

నిడమనూరు : మండలంలోని శీత్లాతండాకు చెందిన యువతి అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని శీత్లాతండాకు చెందిన ఇస్లావత్ హరి పెద్ద కుమార్తె నందిని (21) మిషన్ కుట్టుకుంటూ ఇంటి వద్దనే ఉంటున్నది. శుక్రవారం ఉదయం తల్లిదండ్రులు పనుల నిమిత్తం బయటికి వెళ్లి మధ్యాహ్నం రాగా, నందిని లేదు. ఆచూకీ లభించలేదు. హరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జె.గోపాల్‌రావు తెలిపారు.

టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని సత్కరిస్తున్న కోచ్‌లు, క్రీడాకారులు

టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా రమేశ్

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 17 : టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్ ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంక్షేమ సంఘం భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా కేవీఎస్ ఆనంద్‌బాబా, ట్రెజరర్‌గా సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులుగా సయ్యద్ జాఫర్, నరసింహారెడ్డి, వెంకటయ్య, భరత్, జాయింట్ సెక్రటరీలుగా జి.శ్రీదేవి, రవిశంకర్, కిరణ్‌కుమార్, రఘురాంతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. డీఎస్ఏ మహ్మద్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. అనంతరం కార్యవర్గ సభ్యులను సత్కరించారు. జిల్లాలో టేబుల్ టెన్నిస్‌ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా అధ్యక్షుడు రమేశ్ అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బోయినపల్లి శ్రీనివాస్, అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జి.శ్రీదేవి పాల్గొన్నారు.

కొర్లపహాడ్ టోల్‌ప్లాజా వద్ద యముడు, చిత్రగుప్తుడి వేషధారణలతో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న జీఎమ్మార్ సిబ్బంది

రోడ్డు భద్రతా నియమాలపై వినూత్నంగా అవగాహన

కేతేపల్లి, ఫిబ్రవరి 17 : రోడ్డు ప్రమాదాల నియంత్రణకు జీఎమ్మార్ వరలక్ష్మి గ్రూప్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసుల సహకారంతో వాహనదారులకు శనివారం వినూత్న రీతిలో అవగాహన కల్పించారు. మండలంలోని కొర్లపహాడ్ టోల్‌ప్లాజా వద్ద యముడు, చిత్రగుప్తుడి వేషధారణలో వచ్చిపోయే వాహనదారులకు అవగాహన కల్పించారు. అనంతరం సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో ఓ అండ్ ఎం మేనేజర్ రమేశ్, టోల్ మేనేజర్ శివకుమార్, ప్రతినిధులు సతీశ్, రవితేజ, సాయినాథ్, నాగయ్య, ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ నరేశ్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ ముసాలబ్ అహ్మద్‌కు సన్మానం

నల్లగొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్‌ను సన్మానిస్తున్న కౌన్సిలర్లు, అధికారులు

నీలగిరి, ఫిబ్రవరి 17 : నల్లగొండ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సయ్యద్ ముసాబ్ అహ్మద్‌ను పలువురు కౌన్సిలర్లు శనివారం ఆయన చాంబర్‌లో సన్మానించారు. వార్డుల అభివృద్ధికి సహకరించాలని, వీధుల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. కౌన్సిలర్లు మహ్మద్ ఇబ్రహీం, సమద్, ఇంతియాజ్, రెవెన్యూ ఆర్ఐ గౌస్, సూపరింటెండెంట్ వాజీద్ పాల్గొన్నారు.

విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి

తిరుమలగిరి (సాగర్), ఫిబ్రవరి 17 : విద్యార్థులు రక్తహీనతకు గురికాకుండా సమతుల్య ఆహారం తీసుకోవాలని డాక్టర్ పూర్ణచంద్రుడు సూచించారు. ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్ రాష్ట్రీయ బాల స్వస్థ వైద్య బృందం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని 110 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించామని, అందులో ఒకరికి తీవ్ర లోపం ఉన్నట్లు, 26 మందికి స్వల్ప రక్తహీనత ఉన్నట్లు గుర్తించామన్నారు. వారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్, ఆల్బెండజోల్ టాబ్లెట్లు అందించినట్లు తెలిపారు. డాక్టర్ గౌతమి, ఫార్మాసిస్ట్ అమరావతి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, నోవా, పీఈటీ సునీత, ఏఎన్ఎం నాగలక్ష్మి, రెడ్యానాయక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మామిడాల గ్రామంలో వైద్య సిబ్బందితో సమావేశమైన జాతీయ వైద్య బృందం

అందరికీ వైద్య సేవలు అందించాలి

- జాతీయ ప్రమాణాల పర్యవేక్షణ అధికారులు డాక్టర్ అభిషేక్ తివారీ, డాక్టర్ జ్యోతి ఉల్లాస్

తిప్పర్తి, ఫిబ్రవరి 17 : ప్రతి గ్రామం, మారుమూల పల్లెల్లోని ప్రతి వీధిలో చివరి వ్యక్తి వరకూ వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని జాతీయ ప్రమాణాల పర్యవేక్షణ అధికారులు డాక్టర్ అభిషేక్ తివారీ, డాక్టర్ జ్యోతి ఉల్లాస్ అన్నారు. మండలంలోని మామిడాల గ్రామంలో శనివారం వారు పర్యటించారు. ఆరోగ్య ఉప కేంద్రం ద్వారా రోజుకు ఎంత మందికి ఓపీ పరీక్షలు నిర్వహిస్తున్నారు.. ప్రతి ఇంటికీ వైద్య సేవలు అందుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఉప కేంద్రంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి.. బీపీ, షుగర్, టీబీ పేషెంట్లకు క్రమం తప్పకుండా మందులు ఇస్తున్నారా? అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. బీపీ, షుగర్ పేషెంట్లకు మందులు అందుబాటులో ఉంచాలని, అన్ని రకాల సదుపాయాలు, ఎక్విప్‌మెంట్లు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి, ఇన్‌చార్జి వైద్యులు రాజేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీటిని మళ్లించండి

నెమితలి కత్వ వద్ద నీటిని పరిశీలిస్తున్న ఏఈ రాములు, రైతులు

శాలిగౌరారం, ఫిబ్రవరి 17 : శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీటిని మళ్లించి ఆయకట్టు కింద సాగు చేసిన పంట పొలాలకు సాగు నీరు అందించాలని సంబంధిత అధికారులకు రైతులు విన్నవించారు. ఈ మేరకు నీటిపారుదల శాఖ ఏఈ రాములు, రైతు సంఘం మండల నాయకుడు చామల వెంకటరమణారెడ్డి, రైతులు శనివారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే రామన్నపేట మండలం నెమిలి కత్వ వద్ద పరిశీలించారు. అనంతరం నల్లగొండ నీటిపారుదల శాఖ ఈఈ సురేందర్‌రావును కలిసి ప్రాజెక్టులోకి నీటిని మళ్లించి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు రైతులు తెలిపారు.

ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలి : బుసిరెడ్డి

తిరుమలగిరి (సాగర్), ఫిబ్రవరి 17 : ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మండలంలోని రంగుండ్ల గ్రామంలో తిరుమలనాథ స్వామి కల్యాణోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు స్నేహభావం పెంపొందిస్తాయని, శారీరక, మానసికోల్లాసానికి దోహదపడుతాయని అన్నారు. అనంతరం క్రీడల నిర్వాహకులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ బుర్రి రాంరెడ్డి, సక్కునాయక్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ప్లాట్ అమ్మబడును
నల్లగొండ పట్టణంలో సాగర్ హైవేకి అతి దగ్గరగా జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ ప్రక్కన వున్న పడమర ఫేస్ 215 చ॥గజముల ప్లాట్ అమ్మబడును. సంప్ర॥9963729593.
NLG-310794

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468699 / 9640258899.
NT-319440-All

ప్లాట్లు కొనబడును
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును
★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | మునుగోడు : 9182777636
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | భువనగిరి : 9182777631

ప్రకటన
నా క్లయింట్ అయిన గున్ రెడ్డి వెంకట్ రెడ్డి తండ్రి అంజిరెడ్డి, వయసు:35 సం., వృత్తి:Govt. Employee, నివాసం: ఇంటి నం.3-12, గ్రా: పగిడిమర్రి, మం: కనగల్, నల్లగొండ జిల్లా వారి తరుపున ఇచ్చు ప్రకటన ఏమనగా నా ప్లాట్ యొక్క విక్రయ దస్తావేజు నెం.583/2019, Dated:08-01-2019 SRO-Nalgonda ద్వారా సంక్రమించినటువంటిది దాని యొక్క లింక్ విక్రయ దస్తావేజు నెం.9554/1999, ప్రకాశం బజారు నుండి ఇంటికి వెళ్లుచుండగా పోయినది ఇట్టి విషయమై నల్లగొండ పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు నమోదు చేసినాను సదరు ఆస్తి యొక్క వివరములు ఓపెన్ హౌస్ ప్లాట్ నెం.10, సర్వే నం.499, విస్తీర్ణం 150.00Sq.Yards =125.41 Sq.Mtrs., సదరు ప్లాట్ యొక్క హద్దులు ఉత్తరం:లక్ష్మారెడ్డి గారి స్థలం, దక్షిణం: ప్లాట్ నెం.11 & 12, తూర్పు:ప్లాట్ నెం.9, పడమర: 20.00 వెడల్పు గల రోడ్, ఎవ్వరికైనను పై దస్తావేజులు దొరికినచో నా క్లైంటుకు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములున్నచో తగిన ఆధారములతో (7) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.
సం/- నాంపల్లి చంద్రశేఖర్
న్యాయవాది & నోటరీ
ఇంటి నం.6-2-439/1, శ్రీనగర్ కాలనీ, నల్లగొండ-508001, తెలంగాణ,
నల్లగొండ
తేది:17-02-2024 సెల్: 9440422393